ChimataMusic.com
Patha Patala Parnasala

# కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి

చిత్రం: సుమంగళి (1965)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి

కలలే..

కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి

కలలే..

నా కలలో నీవే కనబడితే ఆ చొరవకు బలమేమి

మరులే..

మరులు మనసులో స్థిరపడితే ఆపై జరిగేదేమి

మనువూ.. ఊఁఉఁ.. ఊఁఉఁ

మనువై ఇద్దరు ఒకటైతే ఆ మనుగడ పేరేమి

సంసారం!

కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి

కలలే..ఏఏ ఏ..

చరణం 1:

అల్లరి ఏదో చేసితిని.. చల్లగ మనసే దోచితివి

అల్లరి ఏదో చేసితిని.. చల్లగ మనసే దోచితివి

ఏమీలేని పేదననీ నాపై మోపకు నేరాన్ని

ChimataMusic.com
Patha Patala Parnasala

ఏమీలేని పేదననీ నాపై మోపకు నేరాన్ని

లేదు ప్రేమకు పేదరికం.. నే కోరను నిన్ను ఇల్లరికం
లేదు ప్రేమకు పేదరికం.. నే కోరను నిన్ను ఇల్లరికం

నింగీ నేలకు కడు దూరం.. మన ఇద్దరి కలయిక విడ్డూరం

కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి
కలలే..
నా కలలో నీవే కనబడితే ఆ చొరవకు బలమేమి
మరులే..
మరులు మనసులో స్థిరపడితే ఆపై జరిగేదేమి
మనువూ.. ఊఉ.. ఊఉ
మనువై ఇద్దరు ఒకటైతే ఆ మనుగడ పేరేమి
సంసారం!

ChimataMusic.com
Patha Patala Parnasala

కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి
కలలే..